శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

నేడు శ్రీకోదండరామస్వామి వారి ఆలయ మహాకుంభాభిషేకం



బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిదిలో వేంచేసియున్న శ్రీకోదండరామస్వామి వారి దేవస్థానంలో అష్టబంధన మహా (సంప్రోక్షణ) కుంభాభిషేకం ఈనెల 23 న ప్రారంభమై 27 వరకు వైభవంగా జరగనున్నాయి. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త దొడ్ల మురళీ కృష్ణారెడ్డి నిర్వహించనున్నారు. ఈనెల 23 వ తేది శనివారం ఆచార్య బుత్విక్‌వరణం, తీర్థ ప్రసాదవిని యోగం, సాయింత్రం కుంభావాహన,ఉక్త హోమములు,తీర్థ ప్రసాద వినియోగం జరగనుంది. 24 వ తేది ఆదివారం అగ్ని ప్రణయనం, కుంభారాధనం,ఉక్తహోమములు,తీర్థ ప్రసాద వినియోగం ,సాయిం త్రం ఉక్తహోమం, తీర్థ ప్రసాద వినియోగం, 25 వ తేది సోమవారం ఉక్తహోమములు,పంచసూక్త హో మములు, నవకళశపనం, తీర్థ ప్రసాద వినియోగం,సాయింత్రం 6 గంటలకు ఉక్తహో మములు,సర్వదేవతా హోమములు నిర్వహించనున్నారు. 26 వ తేది మంగళవారం ఉదయం 8 గంటల నుండి ఉక్తహోమములు మహాశాంతి హోమములు,నవకళశస్నపనము, మహాశాంతి అభిషేకం, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని చెప్పారు. సాయింత్రం 6 గంటలకు శయనాధివాసం, హౌత్రప్ర శంసనం,సర్వదేవతా హోమములు, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని చెపా ్పరు. ఈనెల 27 వ తేది పూర్ణాహుతి,సంకల్పం, అష్టబంధన మహాసంప్రోక్షణ,భక్తులకు దర్శనభాగ్యం, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతుందని అన్నారు. సాయింత్రం శ్రీకోదండరామస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారి కృఫకు పాత్రులు కావాలని మురళీకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

కలువాయమ్మకు ప్రత్యేక పూజలు

కలువాయి మార్చి 22 ప్రభాతవార్త కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ అమ్మ వారికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారిని దరి శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.ప్రత్యేకంగా రాహుకాలం సమయంలో అమ్మవారి వద్ద దీపా లు వెలిగించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి శుక్రవారం సాయి ంత్రం అమ్మవారి సన్నిధి నందు ప్రసాద వితరణను నిర్వహించగా మన్నెం వెంకటమహే శ్వర్‌రెడ్డి,కవితారెడ్డి,సిరివల్లిరెడ్డి,వెంకట శివసాయిరెడ్డి,ఉభయకర్తలు వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.

కోనలో పెనుశిల క్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న మాజీ సియం

పెంచలకోన(రాపూరు),మార్చి22ప్రభాతవార్త ప్ర ముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారిని శుక్రవారం తెలుగుదేశంపార్టీ జాతియ ఆధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దర్శిం చుకోన్నారు. హైదరాబాదులోనిబేగంపేట ఎయిర్ పోర్టు నుండి గోనుపల్లికి హెలికాప్టర్‌లో చేరుకున్న చంద్రబాబు నాయుడు అక్కడి నుండి నేరుగా రోడ్డు మార్గాన పెంచలకోన చేరుకున్నారు.కోనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డుకు ఆలయఅధికారులు సాధర స్వాగతం పలి కారు. కోనలో శ్రీ పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి వారికి చంద్రబాబు నాయుడుపట్టు వస్త్రాములు సమర్పించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి శ్రీ ఆదిలక్ష్మీ అ మ్మవారు, శ్రీ అంజనేయ స్వామి వార్లను దర్శించు కోని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆధి కారులుఆయనకు స్వామి వారి చిత్రపఠాన్ని,స్వామి వారి ప్రసాదాన్ని ఆందజేశారు. అర్చకస్వాములు ఆ యనకు వేదమంత్రాలతోఆశీర్వచనాలు ఆందజేశా రు.అనంతరం ఆయన నేరుగా గోనుపల్లి గ్రామం వద్ద వున్న హెలిప్యాడ్‌కు చేరుకోని విజయవాడకు బయలుదేరి వెళ్లారు. చంద్రబాబు వెంట మాజీ మంత్రి,టిడిపి పాలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, వెంకటగిరి మాజీ ఏమ్మేల్యే కురుగోండ్ల రామకృష్ణ, వెంకటగిరి,సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థులుకురుగోండ్ల సా యిప్రియ,మాజీ ఏమ్మేల్యేలు నెలవల సుబ్రమణ్యం ,పరసా రత్నం, ఉదయగిరి ఎమ్మేల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు కోండేపి గంగా ప్రసాద్,వేమిరెడ్డి పట్టాబిరామిరెడ్డి,కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి,మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మీ, రాపూరు మండల టిడిపి ఆధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,కోండ్లపూడి రాఘవరెడ్డి,పచ్చిగళ్ల రత్నం, తిరుపతిపార్లమెంట్ టిడిపి మైనారిటీ ఉపాధ్యక్షుడు షేక్ ముక్తియార్, పెంచలకోన దేవస్థానం మాజీ సభ్యుడు పీర్ల సోమయ్య,వెంకటగిరి,రాపూరు మాజీ ఏయంసీ ఛైర్మన్‌లు రాజేశ్వర రావు, బెల్లంకోండ మస్తాన్‌నాయుడు,వెంకటగిరి నియోజకవర్గం పరిధి లోనిపలువురుటిడిపి,జనసేన నాయకులు వున్నారు.

365రోజులు ప్రజాసేవలో ఉండి తరిస్తా..

జలదంకి,మార్చ్22,ప్రభాతవార్త:సంవత్సరం పొడ వున ప్రజలతో మమేకపై సేవేపరమావదిగ భావిస్తు పనిచేస్తున్న తనను మనస్ఫూర్తిగ ఆశీర్వదించాలని నెల్లూరు వైకాపా పార్లమెంటు అభ్యర్థి విజయ సా యిరెడ్డి విజ్ఞప్తిచేశారు.విజయసంకల్ప యాత్రలో బాగంగ శుక్రవారం వైకాపాఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాలరెడ్డి ఆద్వర్యంలో జల దంకి మండలం జమ్మలపాళెంలోని ఓప్రవేట్ పంక్షన్ హాలులోపార్టీ నియోజకవర్గస్తాయి ఆత్మీయ సమే వేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిదిగ హాజరై ఆ యన మాట్లాడారు.ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పదాన నడిపించడమే ధ్యేయంగ పనిచే స్తామన్నారు.రేపు జరగబోయే ఎన్నికల్లో ఈని యోజక వర్గానుంచి రాష్ట్రంలోనే అత్యదిక మెజారిటి ఆశిస్తున్నామని అన్నారు.సుదీర్ఘ రాజకీయ అనుబ వమున్న మేకపాటి కుటుంబంనుంచి ఎంఎల్‌ఎగ రాజగోపాలరెడ్డి పోటీచేస్తున్నారని ఆయన విజయం నల్లేరుమీద నడకగా భావిస్తున్నామని మెజారిట కూడా అదిరేలా వుండాలని పిలుపునిచ్చారు.తాను నెల్లూరులో నిత్యం ప్రజలకుఅందుబాటులో వుం టానని తెలిపారు.డిల్లీలోవున్నా కాబోయే రాష్ట్ర పరిపాలనా రాజదాని విశాఖపట్నానికి వెళ్ళినపుడు నెల్లూరులోని తన కార్యా లయంనుండి వీడియో కాన్ఫిరెన్సు ద్వార లేదా పోన్‌లోనైనా ప్రజలు,నాయ కులకు ఎల్లవేళల అందుబాటులోనే వుంటానని తెలిపారు.ఉదయగిరి నియోజకవర్గ తెదెపా అభ్యర్థి కాకర్ల సురేష్ ఒక ఎన్‌ఆర్‌ఐ,అలాగే మరో అభ్యర్థి విదేశాలలో వ్యాపారాలు చేసుకునే వ్యక్తి తేదెపా అ భ్యర్థులుగ ప్రకటించినవారు గత ఐదు సంవత్సరాల కాలంలో ఎన్నిరోజులు ఇండియాలో ఉన్నారో చెప్పా లని ప్రశ్నించారు.అటువంటి వారిని ఎన్నుకుంట ప్రజలకు ఏవిదంగ సేవచేయగలరో ఓటర్లు ఆలో చించాలని కోరారు.కావున ప్రజలకు ఎల్లవేళల అందు బాటులో వుంటున్న తమకు నియోజకవర్గప్రజలు వెన్నుదన్నుగ వుండాలని పిలుపునిచ్చారు.అభివృద్ధిపై తప్పుడు ప్రచారం చేస్తున్న ప్రతిపక్షాలు ఒక్క నెల్లూ రులోనే రెండు పోర్టులు వున్నవున్నాయని గ్రహిం చాల న్నారు.రామాయపట్నంపోర్టు జగన్‌మోహ న్‌రె డ్డి హయాంలో నిర్మించబడిందని తెలుసుకోవాలని అన్నారు.గత ఐదేళ్ళలోఅభివృద్ధి,సంక్షేమం అందించి దేశంలోనే ఆద్రప్రదేశ్‌ను అగ్రగామిగ నిలబెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు.ఇపుడు సిఎంకు ప్రతిఫలం అందిం చాల్సిన సమయం ఆసన్నమైందని అందులో భాగం గ వైసిపి అభ్యర్థులను ఓటుతో ఆశీర్వదించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగ చేసుకోవాలని కోరారు.రాష్ట్రంలో వైనాట్ 175 అన్నది పార్టీ లక్ష్యమని అది నినాదం కాదని ప్రజల సహకారంతో ఆలక్ష్యాన్ని చేరుకోవచ్చని అన్నా రు.రాష్ట్రంలో 87శాతం కుటుంబాలవారు ఏదో ఒక రూపంలో వివిద పదకాలద్వార అబ్దిపొంది వున్నా రని కావున అక్క్యం సుసాద్యమని ప్రకటించా రు. మేకపాటి రాజగోపాలరెడ్డి మాట్లాడుతు ఉదయగిరి లో వైసిపి ఎంపి,ఎంఎల్‌ఎ అబ్యర్థులకు 40వేల మెజారిటి కానుకగ అందించాలని కోరారు.ఈమేరకు కార్యకర్తలు నాయకులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.ఈసమావేశంలో రాజ్య సభ సభ్యులు బీదా మస్తాన్‌రావు,పార్టీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖరరెడ్డి,యువనేత అభినవ్‌రెడ్డి పాల్గొన్నారు.

పకడ్బందీగా ఓటర్ సహాయ కేంద్రాల ఏర్పాటు

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఎక్కువగా పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రాంతాల్లో ఓటరు సహాయక కేంద్రా లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, ఈ విష యంలో సెక్టోరియల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరినా రాయణన్ అన్నారు. కోవూరులోని జేబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను శుక్ర వారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లందరూ ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రశాంతంగా తమ ఓటు హక్కును విని యోగించుకునేందుకు పక్కాగా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే చేపడుతున్నట్లు ఈ సందర్భంగా ఆ యన తెలిపారు. ముఖ్యంగా ఎక్కువ ఓటర్లు గల పోలింగ్ కేంద్రాలు ఉన్న ప్రదేశంలో ఓటరు సహా యక కేంద్రాలు ఏర్పాటు చేసి ఓటరు తమ ఓటు హ క్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సహాయక కేంద్రం ద్వారా ఓటు ఏ పోలింగ్ కేంద్రంలో ఉందో తెలుసుకుని ఆ పోలింగ్ కేంద్రానికి సులువుగా వెళ్లి ఓటు వేసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కారణాల వలన ఓటర్లు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ప్రస్తుతం వేసవి కాలం దృష్ట్యా ఎండా, వడగాలుల నుంచి ఓటర్లకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, టెం ట్లు ఏర్పాటు చేయడం, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు. ముఖ్యంగా ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచ నల మేరకు అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వస తులపై దృష్టి సారించడం జరిగిందన్నారు. ప్రతి కేంద్రంలో వికలాంగుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా ర్యాంపుల ఏర్పాటు, విద్యుత్ లైట్లు, ఫ్యా న్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లపై సెక్టోరియల్ అధికారులు ప్రత్యే క దృష్టి పెట్టి అన్ని ఏర్పాట్లను ముందుగానే సమ కూర్చుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచిం చారు.ఈ కార్యక్రమంలో కోవూరు అసెంబ్లీ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్, ఈఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసులు, తహసీల్దార్ విజయశ్రీ, సెక్టోరియల్ అధికారి ఇందిరావతి, కోవూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, తదితరులు ఉన్నారు.

ఎన్నికల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్

నెల్లూరు అర్బన్,మార్చి22,ప్రభాతవార్త రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగ దు అక్రమ రవాణా జరగకుండా జిల్లా సరిహద్దుల్లో చెక్‌పోస్టులు నిర్వహించి తనిఖీలు చేపట్టాలని రాష్ట్రప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్‌కుమార్ మీనా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆంధ్రప్రదేశ్ సచివాయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికలసందర్భంగా జిల్లా ఎన్ని కల అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రప్ర ధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎ న్నికలు జరుగుతున్న నేపథ్యంలో నగదురవాణా జర గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నా రు.అలాగే రాజకీయ పార్టీలు ప్రచారాలు ర్యాలీలు చేపట్టే ముం దు తప్పనిసరిగా ఎన్నికల అధికారుల నుండి అను మతులు తీసుకోవాలని ఆయన తెలియజేశా రు.డోర్‌టు డోర్ క్యాంపెయిన్లు నిర్వహించే ముందు ఎన్నికల అదికారులనుండి రాజకీయపార్టీల సంబం ధించి ఘర్షణలు వంటివి జరిగినప్పుడు అధికారులు వెంటనే స్పందించాలన్నారు.సంబంధిత సంఘట నలను సంబంధించి నివేదికను సంఘానికిత తెలియజేయాలన్నారు.రాష్ట్రంలో ఓట్ల తొలగింపులు,మార్పులు,కోసం వచ్చినపెండింగ్ దర ఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు.కలెక్టరేట్ నుండివీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల సందర్భంగా నగదు అక్రమరవాణా జరగకుండా తనిఖీలు చేపట్టడానికి 18ప్రాంతాల్లో చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు.జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. కలెక్టర్ ఛాంబర్ నుండి ఎన్నికల వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌తో పాటు పాల్గొన్నారు.

అధికారులపై విమర్శలు సరికాదు-కాకాణి

నెల్లూరు రూరల్,మార్చి 22,ప్రభాతవార్త: రాజకీ యంగా పరిణితి చందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జిల్లా అధికారులను విమర్శించడం పై మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి మండిపడ్డారు.సైదీపురంలో అక్రమ మైనింగ్ జరిగిందంటూ ఆరోపించిన సోమి రెడ్డి ధైర్యం ఉంటే సిబిఐ విచారణ కోరాలని ఆయన అన్నారు.నెల్లూరు పొదలకూరు రోడ్డు లోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు.10-02-2024 ప్రభుత్వానికి ఈ అక్రమ మైనింగ్ పై విచారణ చేయాలంటూ నేను ప్రభుత్వానికి లేఖ రాశానని ఆయన తెలి పారు.సైదాపురం మైనింగ్ కంపెనీల వద్ద సోమిరెడ్డి ముడుపులు ముట్టాయని ఆరోపించారు.అక్రమ మైనింగ్ లో ఎవరి పాత్ర ఉందో తెలవాలంటే విచారణ జరిగేందుకు నేను ప్రభుత్వానికి లెటర్ రాస్తున్న నీకు ఆ దమ్ముంటే ప్రభుత్వానికి లేఖ రా యాలని ఆయన సవాల్ విసిరారు.అవతేగాని జిల్లా అధికారుల పట్ల సోమిరెడ్డి వ్యవహరిస్తున్న తీరు అసంబద్ధంగా ఉందని కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నా రు.జిల్లా అధికారులను విమర్శించే స్థాయి నీది కాద న్నారు.సోమిరెడ్డి సర్వేపల్లి టికెట్ రావడం నాకు ఎంతో సంతోషంగా ఉంది.ఐదు సార్లు పోటీ చేసిన వ్యక్తి టికెట్ వస్తే అవుట్లు కాల్చుకుని సంబరాలు చేసుకున్నారు.అంటే ఆయప ఏ పరిస్థితుల్లో ఉ న్నారో అర్థమవుతుందని అన్నారు.మరోసారి కూడా గెలిచేది నేనే అంటూ దీమా వ్యక్తం చేశ్నారు.ఇవి నా చివరి ఎన్నికలు అంటూ సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ప్రజల వద్దకు వెళుతున్నారని.చివరిసారి ఓడిపోయేందుకు సిద్దంగా సోమిరెడ్డి ఉన్నారని మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి వ్యంగస్త్రాలు సంధించారు.సర్వేపల్లి ప్రజలందరూ వైయస్సార్సీపి వింటే ఉన్నారని సోమిరెడ్డి సురైన గుణపాఠం రాబోయే ఎన్నికల్లో చెప్తారని మంత్రి కాకాని గోవర్ధన్ అన్నారు.

మోహని అవతారంలో శ్రీప్రసన్నుడు

బిట్రగుంట,మార్చ్22,ప్రభాతవార్త:బోగోలు మం డలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగ నల్గవరోజు మో హినీ అవతారంలో శ్రీప్రసన్నుడు కొండబిట్రగుం ట, పాతబిట్రగుంట గ్రామాలలో భక్తులకు దర్శనమిచ్చా రు.విష్ణుమూర్తి అవతారం లో వున్న శ్రీప్రసన్నుడ్ని భక్తులు కనులార వీక్షించి మంత్రముగ్ధ లైనా రు.బ్రహ్మోత్సవాలలో శుక్రవారంనుండి ఆదివారం వరకు సుదూరప్రాంతాలనుంచి భక్తుల రాకపోకలకు భక్తుల రాకపోకలకు సౌకర్యంగ కావలి ఆర్‌టిసి డిపో పరిధిలో అదికారులు ప్రత్యేక సర్వీసుల్ని ప్రారంభిం చారు.శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండ,ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు కావలి డిఎస్‌పి వెంకటరమణ ఆద్వర్యంలో ప్రత్యేక పోలీసు బలగాలుజిల్లా నలుమూలలనుంచి వచ్చిపర్యవేక్షి స్తు న్నాయి.శని, ఆదివారాలలో లక్షమందికి పైగా భక్తులు రావచ్చని అదికారులు అంచనావేస్తున్నారు. కొండబిట్రగుంటలోనేడు...కొండబిట్రగుంట బ్ర హ్మోత్సవాలలో భాగంగ ఐదవరోజైన శనివారం మొక్కుబడులు,తెప్పోత్సవం,గజవాహనసేవ వంటి కార్యక్రమాల్ని నిర్వహించనున్నట్లు ధర్మకర్తల మం డలి చైర్మన్ శ్రీరామ్‌మాల్యాద్రి,ఇఒ రాధాకృష్ణలు తెలిపారు

జిల్లాలో 10కి పది స్థానాలు మన అభ్యర్థులే గెలవాలి

నెల్లూరు,మార్చి 23 ప్రభాతవార్త-విద్య రానున్న ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరుజిల్లాలోని 10కి పది అ సెంబ్లీ,రెండు ఎంపీ స్థానాలను మనమే(కూటమి అ భ్యర్థులే) కైవశం చేసుకోవాలని, ఇందుకోసం జిల్లా లోని జనసైనికులు అందరూ తమకు తోడ్పాటు అం దించాలని ఎన్నికల్లో పోటీ చేసే తెలుగుదేశం అభ్య ర్థులు కోరారు. శుక్రవారం తెలుగుదేశం అభ్యర్థులు పొంగూరునారాయణ, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమి రెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, ఆనం రామ నా రాయణరెడ్డి, పొలంరెడ్డి దినేష్‌రెడ్డిలు జనసేన పార్టీ జిల్లా ప్రదాన కార్యాలయంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షు లు మనుక్రాంత్ చెన్నారెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కూటమి అభ్యర్థులను జనసేన నాయ కులు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి ఘ నంగా సత్కరించారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతు గత నాలు గున్నరేళ్లగా రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుంద న్నారు. అవినీతి తారాస్థాయికి చేరిందని, ఆడవారికి, చిన్నారులకు రక్షణ కరువైందన్నారు. నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని, పెంచిన ఇంటి పన్నులు, డ్రెయినేజీ,రిజిస్ట్రేషన్ చార్జీల పెంపుతో సామాన్యులు అల్లాడి పోతున్నారన్నారు. ఏకపక్ష నిర్ణయాలతో ముఖ్యమంత్రి జగన్ ప్రజలను నానా ఇ బ్బందులకు గురిచేస్తున్నారని, ఎదిరించి వారిపై అక్ర మ కేసులు బనాయించటం, తిరగబడిన వారి ఆర్థిక మూలాలు దెబ్బతీసి ఇబ్బందులకు గురిచేయటం వం టి దారుణాలు రాష్ట్రంలో పరిపాటిగా మారిపో యిం దన్నారు. దీనిని చూసిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్, తమ అదినేత చంద్రబాబులు ప్రభుత్వ వ్యతిరేఖ ఓటు చీల్చకూడదనే ఉద్దేశ్యంతో పొత్తులు పెట్టుకోవటం జరిగిందన్నారు. ఈ పొత్తుల్లో బిజేపి కూడా కలిసి రావటం శుభపరిణామమని, రానున్న రోజుల్లో గెలుపే లక్ష్యంగా అందరూ కలసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేననగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బా బు, తెలుగుదేశం జిల్లా అద్యక్షులు అబ్దుల్ అజీజ్, ఆలి యా, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్

నెల్లూరు అర్బన్,మార్చి22,ప్రభాతవార్త ఓటుహ క్కును నిజాయితీగా వినియోగంచుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ యువతకు పిలుపుని చ్చా రు. స్థానిక నెల్లూర నగరంలోని ఎంజి మాల్లో ఓటు హక్కు వినియోగంపై సెల్ఫీ పాయింట్‌ను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కల క్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటుహక్కుపై అవగాహన కల్పించడానికి సెల్ఫీ కా ర్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సెల్ఫీ పాయింట్ మే 11వ తేదీ వరకు ఉంటుందని ఆయన తెలియజేశారు.ఈ అవకాశాన్ని నెల్లూరు నరగంలోని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆయన తెలి పారు.జిల్లాలో మే 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియో గించుకోవాలన్నారు.జిల్లాలో 18సంవత్సరాల నుండి 21సంవత్సరాల వయస్సు గల యువతీ యువకులు తప్పనిసరిగా ఓటుహక్కును వినియోగంచు కోవా లన్నారు. జిల్లాలో యువతీ యువకులు ఓటుహక్కు గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు.యువతీ యువకులు సెల్ఫీ పాయింట్లు వద్ద సెల్ఫీ తీసు కోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తిరు మలేశ్వర్‌రెడ్డి,జాయింట్ కలెక్టర్ సే తుమాధ వన్, నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్,జిల్లా రెవెన్యూ అధికారి లవన్న,సిపిఓ ఎస్. రాజు,జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు,నుడా వైస్‌చైర్మన్ బా పిరెడ్డి,ఐటీడీఏ ప్రాజెక్టు డైరెక్టర్ రాణిమం దా, పరిశ్రమల శాఖ జిఎం సుధాకర్,డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ సాంబశివారెడ్డి,జిల్లా ఉద్యానవనశాఖ అధి కారి సుబ్బారెడ్డి,డిస్ట్రిక్ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పరి మళ,రెవెన్యూ డివిజనల్ అధికారిమలోల ,తది తరులు పాల్గొన్నారు.

మన సింహపురి మన నారాయణ పాటల ఆవిష్కరణ

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం రచయిత మురళీమోహన్‌రాజు రచించిన మన సింహపురి మన నారాయణ వీడియో పాటను శుక్రవారం నగ రంలోని గోమతినగర్‌లో ఉన్న నారాయణ క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సింహపురి ప్రజలు మేచ్చే అందరికి నచ్చే విధంగా అద్భుతమైన పాలను రాజు రచించాడన్నాడు. ఈ పాట ప్రజల్లోకి వెళ్లి నా గెలుపుకు దోహదపడాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ విజేతరెడ్డి, తాళ్లపాక అనూరాధ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కె.ఎన్.ఆర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు

రాపూరు,మార్చి22ప్రభాతవార్త నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన 12 డివిజన్ పరిధిలోని ధనలక్ష్మీ పురానికి చెందిన కుడుములనాగేశ్వర రావు(కె.ఎన్.ఆర్) శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాడు. నెల్లూరు జిల్లా పర్యటనలో బాగంగా రాపూరు మండలంలోని పెంచలకోనకువచ్చిన చంద్ర బాబు నాయుడు ను, గోనుపల్లిలోని హెలీ ప్యాడ్ వద్ద రూరల్ నియో జక వర్గ నాయకుడుకోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో పాటు కలిసారు.చంద్రబాబు నా యుడు కుడుముల నాగేశ్వర రావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోఆహ్వానించారు.

పౌష్టికాహారం తప్పక తీసుకోవాలి

వరికుంటపాడు, మార్చి22, ప్రభాతవార్త :అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు, బాలింతలకు,గర్భవతులకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని తప్పక తీసుకొని, సద్వినియోగం చేసుకోవాలనీ ఉదయగిరి సిడిపిఓ పచ్చవ లావణ్య అన్నారు.శుక్రవారం మండలంలోని పెద్దిరెడ్డిపల్లి మెయిన్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషన్ పక్వాడా లోగో అబ్బురపరిచింది.ఈ సందర్భంగా సిడిపిఓ పచ్చవ లావణ్య మాట్లాడుతూ గర్భవతులు,బాలింతలు ఆకుకూరలు,పాలు,గుడ్లు ,పండ్లను సమపాళ్ళలో తీసుకోవాలనీ అలాగే ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సైతం తీసుకోవాలన్నారు.మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకుంటే బిడ్డ ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమములో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జెవిఎస్ఆర్ కళావతి, ఎంఎల్‌హెచ్‌వి అలేఖ్య,అంగన్‌వాడీ కార్యకర్తలు భాగ్యలక్ష్మి,జ్యోతి,కవిత,దేవి మరియు గర్భవతులు,బాలింతలు,కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

బుర్రాకు రోజురోజుకు పెరుగుతున్న ప్రజా మద్దతు

ఉలవపాడు, మార్చి 22, ప్రభాతవార్త : జగనన్న సైనికుడు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్‌యాదవ్‌కు కందుకూరు నియోజకవర్గ ప్రజల నుంచి రోజురోజుకు భారీగా మద్దతు లభిస్తోంది. శుక్రవారం కందుకూరు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద ఉలవపాడు ఎంపీటీసీ షేక్ పైజూనిషా, వాకా రాధా, మాధవి కలిసి తమ పూర్తి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మహిళలకు ఎస్సీ, ఎస్టీ,బీసీ, మైనార్టీ ప్రజలకు సామాజిక న్యాయ దృక్పథంతో అవకాశాలు కల్పించారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి మీతో కలిసి పనిచేయడం మాకు సంతోషం అని తెలిపారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం- సీడీపీఓ విజయకుమారి

ఉలవపాడు, మార్చి 22, ప్రభాతవార్త : అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండవచ్చని సీడీపీఓ విజయకుమారి అన్నారు. ఉలవపాడు మండలం కరేడు గ్రామంలో పాతాళం వెంకట సుబ్బయ్య శ్రేష్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ స్టాల్‌ను ఏర్పాటు చేశారు. శుక్రవారం ఐసీడీఎస్ సహకారంతో ఏర్పాటు చేసిన చిరుధాన్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణీ బాలింతలకు చిరుధాన్యాలను ప్రదర్శించి వాటి ఉపయోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యధిక పోషక విలువలు గల చిరుధాన్యాలతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందన్నారు. కొర్రలు, జొన్నలు, సజ్జలు, రాగులు, శనగలు, వేరుశనగలు, బార్ల బియ్యం, పెసలు, గోదుమలు తదితర చిరుధాన్యాలు ఆహార పదార్థాలలో వినియోగించుకుని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని కోరారు. బయట విక్రయించే ఆహార పదార్థాల కంటే అతి తక్కువ ఖర్చుతో చౌకగా దొరికే చిరుధాన్యాలతో ఎన్నో వంటలు చేసుకోవచ్చన్నారు. ఇంటి వంటలు తయారు చేసేందుకు కొంత ఓర్పు కలిగి ఉండాలన్నారు. పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు చిరుధాన్యాల ఆహార పదార్థాలు తినడం ద్వారా అత్యధిక పోషక విలువలు కలిగి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నాగలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు వసంత, శ్రీదేవి, మహిత, మనిషా, పద్మజ, సుగుణ, ఉమా, సీత, శారద, నాగమణి, జాలమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, వార్డులోని గర్భిణీలు, బాలింతలు, పిల్లలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులని గెలిపించుకుంటాం

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం : జనసేన, టీడీపీ, బీజేపీల ఉమ్మడి అభ్యర్థులైన కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించి తీరుతామని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ హామీ ఇచ్చాడు. శుక్రవారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి నివాసంలో కిషోర్ మర్యాదపూర్వకంగా ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిలను కలిశాడు. ఈ సందర్భంగా వారితో జిల్లాలోని రాజకీయ అంశాలపై చర్చించారు. పవన్‌కళ్యాణ్ నిర్ణయానుసారం జనసేన యువతను పరిచయం చేస్తూ సమావేశాలు నిర్వహించి ఉమ్మడి అభ్యర్థులను అఖండ మెజార్టీతో మీ గెలుపుకి కృషి చేస్తానమని ఆయన తెలియచేశాడు.

యువతతో సమావేశమైన శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం : రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు చెందిన యువతతో, తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి సమావేశాన్ని ఆయన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాడు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రాజకీయ పార్టీల గెలుపు, ఓటమికైనా ప్రతి పోరాటానికి విద్యార్థులు, యువత ప్రాధాన్య పాత్రను పోషిస్తారన్నాడు. ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మార్చాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నాడు. చంద్రబాబు సీఎం అయిన 5ఏళ్ళలో 20లక్షల ఉద్యోగాలు యువతకు కల్పిస్తారన్నాడు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా చేసిన ఘనుడు జగనన్నాడు. అంతర్జాతీయ నగరాలతో పోటీ పడేలా రాజధాని అమరావతిలో చంద్రబాబు నిర్మించగలడన్నాడు. 18ఏళ్ళు నిండిన యువతంతా మీ ఓటు ఉందో లేదో చూసుకుని, లేకపోతే వెంటనే నమోదు చేసుకోవాలని ఆయన సూచించాడు. ఏ సర్వే చూసినా రాష్ట్రంలో 81శాతం యువత టీడీపీ జనసేన బీజేపీ కూటమికి ఓటు వేస్తారన్నాడు. నూరు శాతం ఆమంచర్లని పారిశ్రామికవాడగా తీర్చిదిద్దుతామని శ్రీధర్‌రెడ్డి తెలిపాడు. మీ అందరి ఆశీస్సులు నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి, రూరల్ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని ఆయన వారిని కోరుకున్నాడు.

టీబీ రోగులకు పౌష్టికాహారం అందజేత

వరికుంటపాడు,మార్చి 22,ప్రభాతవార్త : ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని రోగులు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలనీ మండల వైద్యాధికారిణి షేక్ కరిష్మా అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 21 మంది కి టీబీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు 9 రకాలతో కూడిన పౌష్టికాహారం కిట్లను వైద్యాధికారిణి షేక్ కరిష్మా అందజే శారు.ఈ కార్యక్రమములో సిహెచ్ఓ రాజశేఖర్‌రాజు,హెల్త్ సూపర్‌వైజర్ ఇరుపోతు వెంకటయ్య,హెల్త్ అసిస్టెంట్ యనమల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధిపై పూర్తిస్థాయిలో అవగాహన చేసుకోవాలి

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : క్షయ వ్యాధిపై ప్రాథమిక స్థాయి నుంచి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేలా ప్రత్యేక దృష్టి సారించినట్లు జిల్లా లెప్రసీ, ఎయిడ్స్,టీబీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాదర్‌వలి అన్నారు. కోవూరులోని వైకేఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల, గుమ్మలదిబ్బ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తదితర ప్రాంతాల్లో శుక్రవారం రానున్న ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి అనేది ఒక అంటు వ్యాధి అని, ఇది ఊపిరితిత్తులకు సంబంధించి చర్మము నుంచి మెదడు వరకు శరీరంలో ఏ భాగానికైనా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధి ట్యూబర్‌క్యులాసిస్ అనే సూక్ష్మ క్రిమి వలన వస్తుందన్నారు. ప్రధానంగా ఈ వ్యాధి లక్షణాలు రెండు వారాలకు మించి ఆకలి తగ్గడం, బరువు తగ్గడం, సాయంత్రం వేళల్లో జ్వరం రావడం, చమటలు పట్టడం వంటివి ఉంటే ఈ వ్యాధి సోకినట్లు అని అన్నారు. ఇటువంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో గళ్ల పరీక్షలు చేయించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఒక వేళ ఈ వ్యాధి సోకితే ప్రత్యక్ష పర్యవేక్షణ ద్వారా మాత్రలు వాడడం వలన ఈ వ్యాధిని పూర్తిగా నివారించే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా మనిషిలో రోగ నిరోధక శక్తి తగ్గినప్పుడే ఇటువంటి వ్యాధులు సోకే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని విద్యార్థులు ఈ వ్యాధిపై ప్రాథమిక దశ నుంచి అవగాహన చేసుకోవాలన్నారు. ప్రధానంగా ఈ వ్యాధి వ్యాపించేందుకు పోషకాహార లోపం, పేదరికం వంటి కారణాలు అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు క్షమ వ్యాధి నివారణ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది ఉన్నారు.

టీడీపీలో చేరిన యువత

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం :నారాయణ విద్యా సంస్థల జీఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నగరంలోని 49వ డివిజనుకి చెందిన పలువురు యువకులు, నగరంలోని గోమతినగర్‌లోని నారాయణ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం టీడీపీలో చేరారు. వారందరికి నారాయణ పసుపు కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరే ప్రతిఒక్కరికి తగు ప్రాధాన్యతని కల్పిస్తానన్నాడు. ఒక్క తెలుగుదేశం పార్టీలోనే యువతకి ఉన్నత భవిష్యత్తు ఉంటుందని మాజీమంత్రి నారాయణ తెలిపాడు. యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నాడు. రానున్న ఎన్నికల్లో ప్రజలు, యువత సైకిల్ గుర్తుకి ఓటువేసి టీడీపీని అధికారంలోకి తీసుకురావాలన్నాడు.

సంక్షేమపథకాలే వైసిపికి శ్రీరామరక్ష

బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త : సంక్షేమపథకాలే వైసిపికి శ్రీరామరక్ష అని 16 వవార్డు కౌన్సిలర్ బిట్రగుంట ప్రమీలమ్మ అన్నారు.ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమపథకాల పట్ల విశేష ఆదరణ చూపుతున్నారని అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గత నాలుగురోజుల నుండి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సంక్షేమపథకాలుఅమలు తీరుపై ప్రశ్నిస్తే వారు ఆనందంగా ఆహ్వానిస్తున్నారని అన్నారు. ఎంపి విజయ సాయిరెడ్డిని,కోవూరు శాసనసభ్యులునల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు .ఈకార్యక్రమంలో ఆమె వెంట పలువురు మహిళలున్నారు.

రెజ్లింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించిన కండలేరు గురుకుల విద్యార్థిని

కండలేరుడ్యాం(రాపూరు),మార్చి22ప్రభాతవార్త : మండలంలోని కండలేరు డ్యాంలోని అంబేద్కర్ బాలికల గురుకులానికి చెందిన విద్యార్థిని లక్ష్మీ ప్రసన్నరాష్ట్ర స్థాయి అండర్ 20 రాష్ట్ర స్థాయి రెజ్లింగ్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించినట్లు గురుకుల ప్రిన్సిపాల్ భారతి శుక్రవారం తెలిపారు. ఈ నెల 20,21 తేదిలలో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 20 రెజ్లింగ్‌పోటీలలో పాల్గొన్న లక్ష్మీ ప్రసన్న ఉత్తమ ప్రతిభ కనపరిచి సిల్వర్ మెడల్ సాధించనట్లు తెలిపారు. కళాశాలలో ఇంటర్‌ప్రథమ సంవత్సరం యం.పీ.సీ చదువుతున్న లక్ష్మి ప్రసన్నకు మంచి కోచ్ ఇచ్చిన కోచ్ ఉదయ్ కుమార్‌ను , ప్రతిభకనపరిచిన విద్యార్థినినీ పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాధ్యాయురాలు చంద్రలేఖ,సహచర విద్యార్థినీలు అభినందించారు.

ఆయూషుశాఖ వైద్యశిభిరాన్ని తనిఖీచేసిన రీజినల్ జాయింట్ డైరెక్టర్

బిట్రగుంట, మార్చ్ 22, ప్రభాతవార్త: కొండబిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగ ఆయూషుశాఖ ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత ఆయుర్వేద శిభిరాన్ని శుక్రవారం ఆయుష్‌విభాగ జోన్3రీజినల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పద్మజాతి ఆకస్మికంగ తనిఖీ చేశారు.ఉత్సవాలకు హాజరయ్యేభక్తులకు ఆయూష్‌శాఖ ఏర్పాటుచేసిన శిభిరంలో భక్తులు అన్నిరకాల సేవలను ఉపయోగించుకోవాలని ఈసందర్భంగ పిలుపునిచ్చారు అనంతరంవివిద రుగ్మతలతో బాదపడుతున్నవారికి ఉచితంగ మందులను పంపిణీచేశారు. ఈశిభిరంలొ ఆయూష్‌శాఖ వైద్యులు చంద్రశేఖర్,మౌలాలి,కృష్ణయ్య,రాజనరశింహం సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని తనిఖీచేసిన ఆర్‌డిఒ

బిట్రగుంట,మార్చ్22,ప్రభాతవార్త: బోగోలు మేజర్ పంచాయతీలోని బోగోలు మండల పరిషత్ ప్రాదమిక పాఠశాలలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగ ఏర్పాటుచేసిన ఎన్నికల పోలింగ్ కేంద్రాన్ని కావలి ఆర్‌డిఒ శీనానాయక్ శుక్రవారం పరిశీలించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకుఒకేచోట నాలుగైదు పోలింగ్ బూతులు ఏర్పాటుచేయబడిన వాటిని త్వరలో జిల్లా కలెక్టర్ తనిఖీచేస్తారన్నారు.ఈపోలింగ్ కేంద్రాలలో ఓటర్లకోసంప్రత్యేక సదుపాయాలు కల్పించాల్సిన అవసరముందని అందుకోసం తహసిల్‌దార్లు సెక్టర్ ఆదికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారుఆయన వెంట తహసిల్‌దార్ సింగంశెట్టి వెంకటరత్నం తదితరులున్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం : ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న అన్ని పోలింగు బూతుల్లో విద్యుత్ సరఫరా ఉందని జిల్లా పర్యవేక్షక ఇంజనీరు వి విజయన్ తెలిపాడు. శుక్రవారం నగరంలోని విద్యుత్‌భవన్‌లో జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఇంజనీర్లు, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాడు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ ఏపీ దక్షిణ ప్రాంత విద్యుత పంపిణీ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కే సంతోషరావు, జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఉన్న 2942 పోలింగు కేంద్రాల్లో సెక్షన్ అధికారులతో ప్రతి ఒక్క పోలింగు కేంద్రాన్ని క్షుణ్ణంగా పనిశీంచి జరిగిందన్నాడు. ప్రతి పోలింగు కేంద్రంలో విద్యుత్ సరఫరా ఉందని ఆయన తెలిపాడు. ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం కోడ్ ఆఫ్ కండక్ట్ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి వర్తిస్తుందని, అవుట్ సోర్సింగు ఉద్యోగులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించాడు. ప్రతి ఒక్కరు ఎన్నికల సమయంలో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల ప్రకారం పనిచేయాలని విజయన్ తెలిపాడు. ఈ సమావేశంలో సీనియర్ అకౌంట్స్ అధికారి మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు టెక్నికల్ శేషాద్రి బాలచంద్రలు పాల్గొన్నారు.

సయోధ్య కుదిరేనా

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఇప్పటివరకు కోవూరు టికెట్‌పై ఆశించడం, గత రెండు సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రచారం కూడా చేసుకోవడం విధితమే. ఈ నేపథ్యంలో జిల్లాలో మారిన రాజకీయ పరిస్థితుల దృష్ట్యా రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిని టీడీపీ అధిష్టానం కోవూరు అభ్యర్థిగా ఎంపిక చేయడం విధితమే. ఇటీవల ఈ విషయంలో పోలంరెడ్డి వర్గీయులు రాజుపాలెంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అధిష్టాన వర్గం మరోసారి పునరాలోచించుకోవాలని లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని చెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం మంగళగిరిలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుతో పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పొంగూరు నారాయణ, బీద రవిచంద్రలు ప్రత్యేకంగా సమావేశమై పోలంరెడ్డిని బుజ్జగించడం జరిగింది. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రస్థాయి పదవి కూడా ఇస్తామని చెప్పడం జరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో సోమవారం వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు స్వయంగా పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసానికి వెళ్లి అరగంట పాటు చర్చలు జరిపారు. ప్రస్తుతం జరగనున్న ఈ ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి, ప్రస్తుత టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డిలు తమకు పూర్తిస్థాయిలో సహకరించాలని వేమిరెడ్డి దంపతులు కోరారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల దృష్ట్యా పోలంరెడ్డి వర్గీయులు ఈ ఎన్నికల్లో ప్రశాంతిరెడ్డికి పూర్తిస్థాయిలో సహకరిస్తారా.. లేక వెన్నుపోటు పొడుస్తారా అనేది పార్టీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం ఇటువంటి పరిస్థితులపై దృష్టి సారించి టీడీపీ మూడు వర్గాలను ఏకం చేసేలా చర్యలు చేపట్టకపోతే పరిస్థితి విభిన్నంగా ఉంటుందని పార్టీ సీనియర్ నాయకులు భావిస్తున్నారు.

గిరిజన గురుకుల పాఠశాలలో క్షయ వ్యాధిపై అవగాహన

రాపూరు,మార్చి22ప్రభాతవార్త : మండల కేంద్రమైన రాపూరులోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో శుక్రవారం క్షయవ్యాధి దినోత్సవసందర్భంగా వ్యాధిపై విద్యార్థినీలకు అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి(లెప్రసీ,టి.బి.ఎయిడ్స్)వారి ఆదేశాల మేరకు వేపినాపి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ప్రమీలా రాజకుమారిఈ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధి లక్షణాలను వ్యాధి సోకినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలుతదితర విషయాలపై అవగాహన కల్పించి అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డియంహెచ్ఓ డాక్టర్ ఖధర్ వళి,గిరిజన గురుకుల ప్రిన్స్‌పాల్ క్రిష్టినా జేమ్స్,డాక్టర్ సుదర్శనమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ జి. లింగమూర్తి, హెచ్.వి.సుప్రజ, టిబి సూపర్‌వైజర్ సిహెచ్ శ్రీనివాసులు రెడ్డి ఆరోగ్య కార్యకర్తలు కాంతమ్మ, హరిత, ఆశాలు, పాఠశాల ఉపాధ్యాయులు,తదితరులున్నారు.

కోనలో హుండీ లెక్కింపు ద్వారా శ్రీవారికి రూ. 93,41,901 రాబడి

పెంచలకోన(రాపూరు),మార్చి22ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి భక్తులు హుండీలో సమర్పించిన కానుకల ద్వారా రూ. 93, 41,901 రాబడి వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమీషనర్ విజయ సాగర్ బాబుతెలిపారు. డిసెంబర్ 27 2023 నుండి మార్చి 22 2024 వరకు 87 రోజులకు గాను స్వామి వారికి హుండీ లోసమర్పించిన కానుకలను శుక్రవారం లెక్కిం చగా ఈ రాబడి వచ్చినట్లు తెలిపారు. అంతే కాకా మిక్సిడ్ బంగారుఆభరణాలు 000. 270 .000 గ్రాము లు, మిక్సిడ్ వెండి ఆభరణాలు కేజి 004.020.000గ్రాములు, విదేశికరెన్సీ కువైట్ దినార్లు 5 దినార్లు 1, 1 దినార్‌లు 13, 1/2 దినార్‌లు 3, 1/4 దినార్‌లు 4, సౌధి అరేభియన్‌రియల్స్ 50.2, సౌది అరేభియన్ రియాల్స్ 50.2,యుఎస్ఎ డాలర్స్ 10 డాలర్‌లు 1, 5 డాలర్లు 9,1 డాలర్16, యునైటెడ్ అరబిక్ ఏమిర్ధేస్ దినార్స్ 50లు 2, 20 దినార్‌లు 4, సింగపూర్ డాలర్ 50లు 3 వచ్చినట్లుతెలిపారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో నెల్లూరు దేవాదాయ శాఖాధికారి జె. శ్రీనివాస రావు, ఇన్‌స్పెక్టర్ యం. సుధీర్ ,లు పర్యవేక్షించగా, ఎపిజిబి సిబ్బంది, ఆలయ ప్రదాన అర్చకులు, కోన అవుట్ పోస్ట్ సిబ్బంది, ఎస్‌బిఐ విశ్రాంతఉద్యోగలు, పాల్గొన్నారు.

కె.ఎన్.ఆర్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన చంద్రబాబు నాయుడు

రాపూరు,మార్చి22ప్రభాతవార్త : నెల్లూరు రూరల్ నియోజకవర్గానికి చెందిన 12 డివిజన్ పరిధిలోని ధనలక్ష్మీ పురానికి చెందిన కుడుములనాగేశ్వర రావు(కె.ఎన్.ఆర్) శుక్రవారం తెలుగుదేశం పార్టీ జాతియ ఆధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాడు. నెల్లూరు జిల్లా పర్యటనలో బాగంగా రాపూరు మండలంలోని పెంచలకోనకువచ్చిన చంద్రబాబు నాయుడును ,గోనుపల్లిలోని హెలీప్యాడ్ వద్ద రూరల్ నియోజకవర్గ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితో పాటు కలిసారు.చంద్రబాబు నాయుడు కుడుముల నాగేశ్వర రావుకు పార్టీ కండువా కప్పి పార్టీలోఆహ్వానించారు

గౌరవరంలో ఆర్ఎస్ఆర్ ఎన్ఎస్ఎస్ క్యాంప్

బిట్రగుంట, మార్చ్22,ప్రభాతవార్త:బోగోలు మండలం కడనూతలలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గౌరవరంలో ఎన్ఎస్ఎస్ క్యాంపులో భాగంగ రెండవరోజైన శుక్రవారం వేసవిలో వచ్చేటటువంటి ఆరోగ్య సమస్యలపై కరపత్రాలద్వార ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అదికారి కిరణ్‌కుమార్,విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్యులను కలిసిన పసుపులేటి సుగుణమ్మ

కావలి మార్చి 21 ప్రభాతవార్త : కావలి నియోజకవర్గంలో స్వతంత్ర అభ్యర్తిగా పోటీ చేస్తున్న పిఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పసుపులేటి సుధాకర్ సతీమణి పసుపులేటి సుగుణమ్మ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పలు నివాసాలకు వెళ్లి ఓటర్లను ఆకర్షిస్తున్నారు. 13వ వార్డులోని పలు వైశ్యనేతల నివాసాలకు వెళ్లారు. కావలి నియోజకవర్గ అభివృద్ధి పూర్తిస్థాయిలో జరగాలంటే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసుపులేటి సుధాకర్‌కు ఓట్లు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అవకాశం ఇచ్చి చూస్తే అభివృద్ధిని పరుగులు తీయిస్తామన్నారు. ఇప్పటికే ఎటువంటి పదవులు అధికారాలు లేకపోయినా కావలి నియోజకవర్గంలో పలు ప్రాంతాలలో అభివృద్ధి చేయడంతో పాటు పేదలను ఆదుకోవడం కూడా జరిగిందన్నారు. వైశ్యులకు అండగా ఉంటామన్నారు. స్వంత నిధులతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఆమె వెంట పసుపులేటి టీం సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

28వ వార్డు వైసిపి ఇన్‌చార్జి కోటా వెంకట్ పసుపులేటి గూటికి

కావలి మార్చి 22 ప్రభాతవార్త : కావలి పట్టణ 28వ వార్డు వైసిపి ఇన్‌చార్జి, వైసిపి పట్టణ సేవాదళ్ ఉప ప్రధాన కార్యదర్శి కోటా వెంకట్ వైసిపికి గుడ్‌బై చెప్పారు. శుక్రవారం కావలి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పసుపులేటి సుధాకర్ గూటికి చేరారు. పసుపులేటి సుధాకర్ ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో మీ గెలుపే మా ధ్యేయమని కోటా వెంకట్ తెలిపారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని, అండగా ఉంటానని పసుపులేటి హామీ ఇచ్చారు. కావలి వైసిపిలో సీనియర్ నేతగా ఉన్న కోటా వెంకట్ ఉన్నపళంగా పార్టీని వీడి స్వతంత్ర అభ్యర్థి సుధాకర్ పంచన చేరడంతో చర్చనీయాంశమైంది.

కావలి విష్ణాలయంలో లక్ష్మి జయంతి, శాంతి కళ్యాణం

కావలి మార్చి 22 ప్రభాతవార్త : కావలి పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ భూసమేత లక్ష్మికాంతస్వామి (విష్ణాలయం) ఆలయంలో ఈ నెల 24వ తేదీ సాయంత్రం 6.గంటలకు లక్ష్మి జయంతి సందర్భంగా శ్రీ వేంకటేశ్వరస్వామి కళ్యాణం జరుగుతుందని ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త బసవరాజు కృష్ణమోహన్ తెలిపారు. ఈ కళ్యాణంలో పాల్గొను దంపతులు తమ గోత్ర నామాలతో ఆలయ అనువంశిక అర్చకులు రామాచారుల వద్ద పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. కళ్యాణంలో పాల్గొనే దంపతులకు స్వామివారి శేష వస్త్రములు అమ్మవారి పూజవద్ద ఉంచిన జాకెట్టు, తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదం అందచేయడం జరుగుతుందని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వేసవిలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : దీర్ఘకాలిక రోగాలతో బాధలు పడుతున్న వారు ఈ వేసవిలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నిరంజన్ అన్నారు. కోవూరు పంచాయతీ పరిధిలోని సచివాలయం-3 ప్రాంతంలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారు మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా నడక, వ్యాయామం లాంటి వాటిపై ప్రజలు దృష్టి పెట్టడం వలన కొన్ని రోగాలను నయం చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఉదయగిరిలో క్షయవాధిపై అవగాహన కార్యక్రమం

ఉదయగిరి,మార్చి22,ప్రభాతవార్త : మండలకేంద్రమైన ఉదయగిరిలోని పట్టణంలో జాతీయ క్షయవ్యాధి నివారణ దినోత్సవాన్ని గండిపాలెం ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ శివకల్పనారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య,జిల్లా క్షయ,కుష్టు,ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ ఖాదర్‌వలీ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.ప్రజలు క్షయవ్యాధిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్థానిక క్రీసెట్ విద్యార్థులతో కలిసి క్షయవ్యాధిపై ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు.టిబి వ్యాధి ఓడాలి దేశం గెలవాని,గల్ల పరిక్షతో క్షయవ్యాధి నిర్ధారించుకో,చేయి చేయి కలుపుతో క్షయవాధిని తరిమి కొడదాం అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.క్షయవాదిని మొదట్లో గుర్తించినట్లయితే త్వరగా నివారించవచ్చునన్నారు.జలుబు,దగ్గు,కళ్లు ఎర్రబడటంలాంటి లక్షణాలు ఉంటే వెంటనే ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకుని మందులు వాడాలనితెలిపారు.వ్యాధి నిర్ధారణ అయితే ఉచితంగామందులు అందించి 6 నెలల్లో వ్యాధి నివారిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు,మురళీ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వీపిఆర్‌ని కలిసిన అల్లూరు మండల నేతలు

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం : నెల్లూరు లోక్‌సభ పరిధిలోని నియోజకవర్గాల వారీగా నాయకులు, కార్యకర్తలు, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర ఆధ్వర్యంలో ఈస్ట్ గోగులపల్లికి చెందిన సీనియర్ నాయకులు శ్రీనివాసరావు, కాంతారావు, భాస్కర్, వెంకటేశ్వర్లు, శివ, స్వరూవ్, ఓరంపాటి శ్రీనివాసులు ఇతర నాయకులు ప్రభాకర్‌రెడ్డిన నగరంలోని మాగుంటలేఅవుట్‌లో ఉన్న ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, మీకు గెలుపే లక్ష్యంగా పనిచేస్తామన్నారు.

65 రేషన్‌బియ్యం బస్తాలను పట్టుకున్న రూరల్ సిఐ

కావలి మార్చి 22 ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న 65 రేషన్‌బియ్యం బస్తాలను కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసరావు గౌడ్ దాడి చేసి పట్టుకున్నారు. ఒంగోలు నుండి నెల్లూరుకు రేషన్ బియ్యాన్ని బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు రూరల్ సిఐ శ్రీనివాసరావు గౌడ్ శుక్రవారం తెలిపారు. ప్రకాశం జిల్లా వల్లేటివారిపాలెంకు చెందిన బొలేరో వాహనం డ్రైవర్ శివకుమార్ రిజిస్ట్రేషన్ లేని వాహనంలో తరలిస్తుండగా అతనిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు. బొలేరో వాహనం ఓనర్ కావలి బాలక్రిష్ణారెడ్డి నగర్‌కు చెందిన సురేష్ అనే వ్యక్తిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత కీలకం

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : ప్రజాస్వామ్య దేశంలో ఓటు అత్యంత కీలకమని , దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్వీప్ నోడల్ అధికారి పీవీ రత్నం అన్నారు. కోవూరు మండలం పాటూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో స్వీప్ ప్రోగ్రామ్ కింద ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఓటర్లు ఓటు హక్కుపై పూర్తిస్తాయిలో అవగాహన చేసుకోవాలని , అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ , ఆఫ్‌లైన్ సౌకర్యాలు కూడా మననం చేసుకోవాలన్నారు. ఎన్నికల సమయాల్లో అవినీతి పద్దతులను నిరోధించడానికి ఎన్నికల అధికార యంత్రాంగానికి ఏ విధంగా సమాధానం ఇవ్వాలో అనే విషయాలపై కూడా వీరు ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ స్వీప్ నోడల్ అధికారి రవిశంకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

వైసిపికి రాంరాం చెప్పిన వైశ్యనేత గాదంశెట్టి

కావలి మార్చి 22 ప్రభాతవార్త : కావలి పట్టణ 30వ వార్డు మాజీ ఫ్లోర్ లీడర్ వైసిపి నేత కనమర్లపూడి వెంకట నారాయణ అనుయాయులు, పట్టణ వైసిపి మాజీ కార్యదర్శి, వైశ్యనేత గాదంశెట్టి మల్లికార్జున వైసిపి పార్టీకి రాంరాం చెప్పారు. శుక్రవారం కావలి నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి పసుపులేటి సుధాకర్‌కు మద్దతునిచ్చారు. స్వతంత్ర అభ్యర్థి సుధాకర్ గాదంశెట్టికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. వైసిపి పార్టీలో ఎంతో కాలంగా పనిచేసిన వైశ్యనేత తనకు మద్దతునివ్వడం ఆనందంగా ఉందని పసుపులేటి తెలిపారు. ఈ సందర్భంగా గాదంశెట్టి మాట్లాడారు. పసుపులేటి సుధాకర్ విజయానికి అహర్నిశలు పాటుపడతానని గాదంశెట్టి తెలిపారు. 30వ వార్డులోని గాదంశెట్టి వైసిపిని వీడి వెళ్లడంతో చర్చనీయాంశమైంది.

ఎన్నికల ప్రచారం ప్రారంభించిన నిరంజన్‌బాబురెడ్డి,

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : కోవూరు మండలం పాటూరు లో నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, కోవూరు ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి, ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రస్తుతం అమలువుతున్న పథకాలు తిరిగి మళ్లీ రావాలంటే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ఇవి అమలవుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.ముఖ్యమంత్రి నిత్యం ప్రజల్లో ఉంటూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దారన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ముఖ్యమంత్రి జగన్ ఒక్కడే సింగిల్‌గా. సింహంలా వస్తారన్నారు. ఎవరెన్ని విమర్శలు చేసినా ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని, ఈ విషయాన్ని ఇప్పటికే ప్రజలు తీర్మానించారన్నారు.ముఖ్యంగా గ్రామాల్లో సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి మానిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రతి హామీని నెరవేర్చిన ఘనత తమ ప్రభుత్వానిదే అన్నారు. ప్రజలు కూడా ప్రభుత్వం చేసే మంచిని పూర్తిగా అర్థం చేసుకుంటున్నారన్నారు. గడపగడపకు ప్రభుత్వం ద్వారా ఆ ఇంటికి ఎంతమే లబ్ది చేకూరిందో వారికి వివరించేలా ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకం తమకెంతో సంతోషంగా ఉందన్నారు.. అనంతరం ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు విజయసేనారెడ్డి., వైసీపీ నేతలు ఆదిరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, కేతా మల్లికార్జున, ప్రసాద్ సచివాలయ కన్వీనర్ ప్రసాద్,్, తదితరులు ఉన్నారు.

తక్షణమే స్పందించిన ఐసీడీఎస్ పీడీ.. అయిన వారి చెంతకు చేరిన వృద్ధురాలు

నెల్లూరు టౌన్, మార్చి 22, ప్రభాతవార్త : సుమారు రెండు వారాల కిందట రాయపు నాగమ్మ సుమారు 90 ఏళ్ల వృద్ధ మహిళ ఇంటి వద్ద నుంచి తప్పిపోయిందో లేక మరి ఏదైనా కారణమో తెలియదు గాని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పోతిరెడ్డిపాలెం సమీపంలో గంగవరం కాలువ బస్టాండ్ వద్ద బిక్కు బిక్కు మంటూ కాలం గడిపింది. ఈ విషయాన్ని సమాచార మాధ్యమాల ద్వారా తెలుసుకున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మిషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా శాఖ వర్కింగ్ చైర్ పర్సన్ వైకుంఠ రామకృష్ణయ్య స్పందించి ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే స్పందించిన ఆమె ఆ వృద్ధ మహిళ ఆచూకీ తెలుసుకోవాలని ఇందుకూరుపేట సీడీపీఓ-2 అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయలక్ష్మీ, కార్యకర్తలకు ఆదేశించారు. వెంటనే రంగంలోకి దిగిన వారు ఎట్టకేవలకు వృద్ధ మహిళను గుర్తించారు. ఆమె వచ్చిన సమాచారంతో తోటపల్లిగూడూరు మండలం కొత్త కోడూరు, మాలపాలెంకు చెందిన ఆ వృద్ధ మహిళ తమ్ముని కుమారుడు వరుసకు మేనల్లుడు అయిన కేశవులు చెంతకు చేర్పించారు. ఆ వృద్ధ మహిళను ఓల్డ్ ఏజ్ హోమ్‌లో చేర్పిస్తామని ఐసీడీఎస్ సిబ్బంది చెప్పగా ఆమెను తామే చూసుకుంటామని చెప్పినట్లు సమాచారం. ఈ వృద్ధ మహిళ కుమారుడు దాసు చింతారెడ్డిపాలెంలో కాపురం ఉంటూ ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నట్లు తెలిసింది. వృద్ధ మహిళ నాగమ్మ నెల్లూరు నగరం ఎన్టీఆర్ నగర్ సమీపంలోని రాయప్పపాలెంలో గతంలో నివాసం ఉండగా ఆమె భర్త నారాయణ చనిపోయిన తరువాత ఆ ఇంటిని అమ్మేశారు. ఆ తరువాత కుమారుడు దాసు తల్లి నాగమ్మను కేశవులు వద్ద విడిచిపెట్టినట్లు తెలిసింది. ఇటీవల నాగమ్మకు పక్షవాతం రావడంతో వైద్య చికిత్సలు కూడా చేయించినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అనాథగా బస్సు షెల్టర్‌లో సుమారు పది రోజుల పాట తల దాచుకుంటూ బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్న ఈ వృద్ధ మహిళ నాగమ్మను అయినవారి వద్ద చేర్పించిన ఐసీడీఎస్ పీడీ శాఖ సిబ్బంది పనితీరు పట్ల, సమాచారం అందించిన అంబేద్కర్ మిషన్ వర్కింగ్ చైర్‌పర్సన్ రామకృష్ణయ్యలను పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం సాయంత్రం ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ బి.హేన సుజన్ మాట్లాడుతూ తమ శాఖకు సంబంధించిన సమాచారాన్ని తెలియజేస్తే తక్షణమే తాము స్పందించి చర్యలు తీసుకుంటామని అన్నారు.

బద్ధివోలు రోడ్డు వద్ద బోర్డర్ చెక్‌పోస్టు

మనుబోలు, మార్చి 22, ప్రభాతవార్త : మండలంలోని బద్ధివోలు రోడ్డు వద్ద నెల్లూరు- తిరుపతి జిల్లాల సరిహద్దుల్లో పోలీసులు బోర్డర్ చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. ఎస్పీ ఆదేశాల మేరకు అసెంబ్లీ, లోకసభ ఎన్నికల నేపథ్యంలో ఇక్కడ పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. 2022లో జిల్లాల విభజన నేపథ్యంలో నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరు తిరుపతి జిల్లాలో కలిసింది. ఫలితంగా తిరుపతి, నెల్లూరు జిల్లాలు వేరయ్యాయి. అదే విధంగా 2019 ఎన్నికల్లో పెల్లకూరు, కాళహస్తి మధ్యలో చిత్తూరు- నెల్లూరు జిల్లా చెక్‌పోస్టు పెట్టారు. అనంతరం జరిగిన రాష్ట్ర విభజన, జిల్లాల పునర్విభజనతో నెల్లూరు జిల్లా బద్ధివోలు రోడ్డు హద్దుగా మారింది. ఈ నేపథ్యంలో ఎస్సై అజయ్‌కుమార్ మాట్లాడతూ మూడు సిఫ్టులో ఏఎస్సై, హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్, హోమ్ గార్డు నాకా బంద్ తరహాలో వాహనాలు తనిఖీ చేసి డబ్బులు, మద్యం గుర్తించి కేసులు నమోదు చేస్తారని చెప్పారు. 50 వేలు పైన రూ.10లక్షల లోపల డబ్బు పట్టుబడితే తగిన రసీదులు చూపించాలని రూ.10లక్షల పైన దొరికితే ఫ్లైయింగ్ స్క్వాడ్ రంగంలోకి వస్తుందని ఎస్సై వివరించారు.

టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్ విడుదల

నెల్లూరు,మార్చి22 ప్రభాతవార్త-విద్య : దేశంలోని ప్రముఖ జీవితబీమా సంస్థల్లో ప్రధానమైన తమ సంస్థ టాటా ఏఐఏ రైజింగ్ ఇండియా ఫండ్‌ను విడుదల చేయటం జరిగిందని టాటా ఏఐఏ ఉత్పత్తులు, ప్రతిపాదనల విభాగం అధ్యక్షులు సమిత్ ఉపాధ్యాయతెలిపారు. శుక్రవారం నగరంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాము విడుదల చేసి ఫండ్‌తో భారతదేశ వృద్ధిలో భాగస్వాములను చేస్తుందన్నారు. ఈ నూతన ఫండ్ ఆఫర్ ఈనెల 31తో ముగుస్తుందన్నారు. ఎన్ఎఫ్ఓ కాలంలో వినియోగదారులకు రూ.10 ఎనఏవి యూనిట్లు అందించనున్నామన్నారు. రైజింగ్ ఇండియా ఫండ్ ఆత్మనిర్భర్ భారత్ కథను నడిపించే కీలక రంగాల్లో, కంపెనీల్లో పెట్టుబడి పెడుతుందని తెలిపారు. వీటిలో మౌళిక సదుపాయాలు, డిజిటల్ రక్షణ, తయారీ, బ్యాంకింగ్, వంటి అంశాలు ఉంటాయన్నారు. తమ సంస్థల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా భాతరీయ ఈక్విటి మార్కెట్ దీర్గకాలిక వృద్ధి సాదించందుకు సాధ్యపడుతుందన్నారు. ఈ నూతన ఫండ్ ఆఫర్‌ను ప్రోఫిట్,పరమ్‌రక్షక్ సొల్యూషన్స్, పరమ్‌రక్షక్ ప్లస్ సొల్యూషన్స్ తో పొందవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యానికి, డబ్బుకు అమ్ముడుపోయి టిడిపిలో చేరలేదు..! అభిమానంతో టిడిపిలో చేరా..!!

కావలి మార్చి 22 ప్రభాతవార్త : మధ్యానికి, డబ్బుకు అమ్ముడుపోయి తెలుగుదేశం పార్టీలో చేరలేదని అభిమానంతో ఆ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందని పోలీసు హౌసింగ్‌బోర్డు కార్పొరేషన్ రాష్ట్ర ఛైర్మన్ మెట్టుకూరి చిరంజీవి రెడ్డి సోదరుడు అమరజీవి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తనపై వచ్చిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. కావలి కావ్య క్రిష్ణారెడ్డి, ఉదయగిరి కాకర్ల సురేష్, ఎంపి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిల విజయానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. 2001లో సిద్ధనకొండూరు ఎంపిటిసిగా పోటీ చేశానన్నారు. 2002లో అనంతపురం సర్పంచ్‌గా గెలవడం జరిగిందన్నారు. 2007లో పెదకొండూరు ఎంపిటిసిగా గెలిచామన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఆ నాటి అభ్యర్థి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి వెంట ఉంటూ ఆయన కోసం పనిచేశామన్నారు. 2011లో రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి కోసం పోటీ చేసినపుడు తాను కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అభిమానంతో ప్రతాప్‌రెడ్డికి ఓటు వేయడం జరిగిందన్నారు. ప్రతి చోట అభిమానంతో పనిచేయడం తప్ప డబ్బులుకోసం కాదన్నారు. 2019లో కావలి బిపియస్ సెంటర్‌లో జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా వైసిపి కండువా వేసుకోవడం జరిగిందన్నారు. కావలి టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి వ్యక్తిత్వం, మంచితనం, నిరాడంబరత నచ్చి ఆయన విజయానికి కృషి చేయాలని ముందుకు రావడం జరిగిందన్నారు. ఆయన గెలుపుకు శాయశక్తులా పనిచేస్తామన్నారు. 15యేళ్లుగా ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి దగ్గర ఉన్నపుడు మంచి వాడిని ఎలా అయ్యానని, ఇప్పుడు మాత్రం చెడ్డవాడినా.. అని ఆయన ప్రశ్నించారు. బయట ఊరివాళ్లు ఇక్కడ కండువా కప్పుకోవడం తప్పని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. డబ్బుకు అమ్ముడుపోయానని ఒక పత్రికలో వచ్చిన కథనాన్ని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నానన్నారు. కావలి నియోజకవర్గంలో తమకు బంధువర్గం, ఓట్లు ఉన్నాయన్నారు. అభిమానంతో టిడిపి కండువా కప్పుకున్నామన్నారు. కావ్య క్రిష్ణారెడ్డి గెలుపు ఖాయమన్నారు.

పర్యావరణ పరిరక్షణ కృషికి పోర్టుకు అవార్డు

ముత్తుకూరు,మార్చి22,ప్రభాతవార్త : ఆదానికృష్ణపట్నం పోర్టులో పర్యావరణ పరిరక్షణ కాలుష్య నియంత్రణకు ఆరోగ్యం,భద్రత వంటి రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలను గుర్తించి ప్రతిష్టాత్మకమైన 2023 ఆపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ ప్లాటినం అవార్డును శుక్రవారం అపెక్స్ గ్రీన్ ఇండియా ఫౌండేషన్ న్యూ ఢిల్లీలో ప్రకటించడం జరిగింది.అవార్డు రావడం పట్ల ఆదాని కృష్ణపట్నం పోర్టు సీఈఓ జిజెరావు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదాని కృష్ణపట్నం పోర్టులో ముఖ్యంగా చేపడుతున్న మొక్కల పెంపకం,ఆరోగ్య పరరిక్షణ,భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడంతోపాటు కాలుష్యనివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని అలాగే ఉద్యోగులు,కార్మికుల నైపుణ్యాభిధ్దికి ఆదాని కృష్ణపట్నం పోర్టు కృషి చేస్తుందన్నారు.అపెక్స్ ఇండియా గ్రీన్ లీఫ్ అవార్డు 2023కొరకు ఆయా రంగాల్లో ఆదర్శప్రాయమైనవిజయాలను గుర్తించి సంస్థలకు ప్లాటినం, అవార్డును ఫౌండేషన్ ప్రకటించింది.అపెక్స్ ఇండియా గ్రీన్ లిఫ్ అవార్డు 2023 పర్యావరణ పరిరక్షణను మెరుగుపరచడానికి మనం పనిచేసే ప్రాంతం,నివసించే ప్రాంతాల్లో పర్యావరణ ప్రయోజనాల కోసం దీర్ఘకాలిక మార్పులను సృష్టించేందుకు బాధ్యతాయుతమైన వినూత్న కార్యక్రమాలు,అభ్యాసాలకు గుర్తింపుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్లాటినం అవార్డు ప్రకటించడంతో మరింతగా పర్యావరణ, పరిరక్షణ, ఆరోగ్య, భద్రతకు కృషి చేస్తామన్నారు.

వాహనాలు తనీఖి చేసిన సిఐ హైమారావు

బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త : బుచ్చిరెడ్డిపాళెంలోని టోల్‌గేట్ వద్ద సిఐ హైమారావు వాహనాలు తనీఖి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వాహనాలలో చట్టవ్యతిరేఖంగా ఏదైనా నగదు,అక్రమ మద్యం వంటివి తీసుకొని వెలుతుంటే వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేయడంజరుగుతుందని అన్నారు.ఎవ్వరైనా చట్ట వ్యతిరేఖమైన వాటిని రవాణా చేస్తున్నట్లు తెలిస్తే వెంటనేపోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. జిల్లా అధికారుల ఆదేశానుసారం ముమ్మరంగా వాహనాలు తీనఖి చేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

కలువాయమ్మ ప్రత్యేక పూజలు

కలువాయి మార్చి 22 ప్రభాతవార్త : కలువాయి గ్రామదేవత శ్రీకలువాయమ్మ అమ్మవారికి శుక్రవారం ప్రత్కేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు.శుక్రవారం కావడంతో భక్తులు అమ్మవారిని దరి ్శంచుకొని మొక్కులు తీర్చుకున్నారు.ప్రత్యేకంగా రాహుకాలం సమయంలో అమ్మవారి వద్ద దీపాలు వెలిగించి మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతి శుక్రవారం సాయి ంత్రం అమ్మవారి సన్నిధి నందు ప్రసాద వితరణను నిర్వహించగా మన్నెం వెంకటమ వాశ్వర్‌రెడ్డి, కవితారెడ్డి,సిరివల్లిరెడ్డి,వెంకట శివసాయిరెడ్డి,ఉభయకర్తలు వారి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అమ్మవారి దర్శనం అనంతరం తీర్ద ప్రసాదాలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలలో పోషక పఖ్వాడ వారోత్సవాలు

బిట్రగుంట,మార్చ్22,ప్రభాతవార్తఃబోగోలు మండలం జువ్వలదిన్నె సెక్టార్,బోగోలు సెక్టార్ పరిదిలో ని ఎస్‌విపాళెం,చెంచులక్ష్మీపురం ఎస్‌టికాలనీలలో శుక్రవారం పోషకాహార పఖ్వాడ వారోత్సవాలు నిం్వహించారు.వేర్వేరుగ జరిగిన ఈ కార్యక్రమాలలో అంగన్‌వాడీ సూపర్ వైజర్‌సు భాషిణి,కోటేశ్వరిలు పాల్గొని పోహకాహార విలువలగూర్చి గర్భిణీలు బాలి ంతలకు అవగాహన కల్పిం చారు .ఈకార్యక్రమంలో ఆయా పరిదిలోగల అంగన్‌వాడి కార్యకర్తలు సహాయకులు గర్బిణీలు,బాలింతలు పాల్గొన్నారు.

బ్రాహ్మణక్రాకలో వైకాపా సభ సక్సస్...పుల్ జోష్‌లో నేతలు

జలదంకి,మార్చ్22,ప్రభాతవార్తః జలదంకి మండలం బ్రాహ్మణక్రకలో శుక్రవారం వైకాపా నిర్వహించిన సభకు ఆపార్టీ నాయకులు,కార్యకర్తలు బార

హనుమంతసేవ ఉత్సవంలో శ్రీవేణుగోపాలస్వామి వారు

బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త బు చ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు గ్రా మంలో కొలువైవున్న శ్రీ రుక్మిణి సత్య భామా సమేత శ్రీ వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్స వాలలో భాగంగా హను మంతసేవ ఉత్స వం కన్నుల పండుగగా నిర్వహించారు. గ్రామో త్స వంలో భక్తులు స్వామి వారిని దర్శించుకొని తరించారు. ఉభయకర్తలుగా పెనాక అమర్‌నాద్‌రెడ్డి వ్యవహరించారు. కార్యక్రమాలను ఆలయ ధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్య వేక్షించారు.

శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్‌లో గ్రాడ్యుయేషన్‌డే సంబరాలు

బుచ్చి మార్చి 22 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం లోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో గ్రాడ్యు యేషన్‌డే కా ర్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ శ్రీహర్ష (హర్ష డెంటల్ క్లీనిక్ బుచ్చిరెడ్డిపాళెం) పి.వి కృష్ణారావు ,అపస్మా జిల్లా ట్రెజరర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ హర్ష మాట్లాడుతు ఈ పాఠశాలలో ప్రైమరీ తరగతులు చదివినట్లు తెలిపారు. నాటికి నేటికి ఈ పాఠశాలలో అదే క్రమశిక్షణ,శ్రద్ధగా చదవడం కనిపిస్తుందని అన్నారు. పివి కృష్ణారావు మాటా డుతు శ్రీదర్‌జీ తన పాఠశాలలను చూసుకుంటు జిల్లాలో ఉన్న అన్ని పాఠశాలల సమస్యలను కూడా పరిష్క రిస్తున్నారని అన్నారు. నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా మమ్మల్ని ముందుకు నడిపిస్తున్నారని అన్నారు. ఈ పాఠ శాల 33 సంవత్స రాల నుండి మంచి విలువలతో చక్కటి వాతావరణంలో విద్యార్థులు తీర్చిదిద్దుతు న్నా రని అన్నారు. ఈ పాఠశాల పూర్వ విద్యార్థులు దేశ, విదేశాలలో ఉన్నత స్థానంలో ఉన్నారని తెలియజే యడానికి గర్వస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా 32 మంది విద్యార్థులకు గ్రాడ్యుయేషన్‌డే పురస్కారాలు అందజేశారు.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్, ఫ్రిన్సిఫల్ సురేఖ,క్లాస్ టీచర్ విజయలక్ష్మి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

20, 24వ వార్డుల నుంచి 200 మంది వైసిపిలో చేరిక

కావలి మార్చి 22 ప్రభాతవార్త కావలి పట్టణంలోని 20, 24వ వార్డులకు సంబంధించి టిడిపి పార్టీకి చెందిన 200 మంది కార్యకర్తలు శుక్రవారం ర్యాలీగా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సమ క్షంలో వైసిపిలో చేరారు. కావలి ఎమ్మెల్యే నివాసానికి తరలివచ్చారు. వారందరికి కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి వైసిపిలోకి ఆహ్వానించారు. ఈ వార్డుల ఇన్‌చార్జి యిర్మియా ఆధ్వర్యంలో టిడిపికి చెందిన బి.ఝాన్సి, ఎ.స్వాతి, ఎం.శ్రీవల్లి, తేజ, జాను, మరియమ్మ, రవికుమార్, అమర్, రవి, ఉదయ్, సన్ని, విక్కీలతోపాటు 200ల మంది కార్యకర్తలు పార్టీలో చేరడం ఎంతో ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తె లిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్‌వన్‌గా తీర్చిదిద్దుతున్న జగనన్న విధానాల పట్ల ఆకర్షితులై వైసిపి పార్టీలో చేరారన్నారు. అతి తక్కువ సమయంలో నాలుగు లక్షల ఉద్యోగాలిచ్చిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. విద్యార్థులు యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు, తనకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించండి..

వరికుంటపాడు,మార్చి 22,ప్రభాతవార్త : త్వరలో జరుగనున్న అసెంబ్లీ ఎన్నికలు సజావుగా,సక్రమంగా జరగడంలో అన్ని శాఖల అధికారులు భాగస్వా మ్యు లు కావాలనీ ఉదయగిరి నియోజకవర్గ ఎన్నికల అధి కారి యం.రాజా రమేష్ ప్రేమ్ కుమార్ అన్నా రు.శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మండలంలోని అన్ని శాఖల అధికారులతో ఆయన సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు పూర్తి అయ్యే వరకు వాలంటీర్ల ను ఉపయోగించవద్దని తెలిపారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎవ్వరు ఉల్లంగించిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ,పార్టీల సమావేశాల్లో ఎన్నికల ప్రచారాల్లో ఉద్యోగులు పాల్గొంటే వెంటనే ఉద్యోగం ఊడుతుందనీ,అలాగే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.మీ విధులను మీరే నిర్వర్తించాలనీ ఇక్కడ ఎవ్వరికి మినహాయింపు ఉండదన్నారు.బీఎల్‌వో లు ప్రతిరోజు తమ పరిధిలో ఏం జరుగుతుందో పరిశీలించడంతో పాటు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను అమలు అయ్యేలా చూడాలన్నారు.అలాగే కొంత మంది బీఎల్‌వోలు అందుబాటులో ఉండడం లేదనీ కనీసం ఫోన్ లలో కూడా అందుబాటులోకి రావడం లేదనీ ఫిర్యాదులు వస్తున్నాయనీ ,అందుబాటులో లేని వారిపై చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు.నిష్పక్షపాతంగా,సజావుగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఓక్కరు సహకరించాలన్నారు.ఈ సమావేశంలో ఎంసీసీ (ఎంపిడిఓ)తోట వెంకటకృష్ణకుమారి సచివాలయ ఉద్యోగులు యూనిఫామ్ ధరించి రాకపోవడం పై అసహనం వ్యక్తం చేశారు.ప్రతి ఓక్కరు తప్పక యూనిఫామ్ ధరించి రావాలని సూచించారు.గ్రామాల్లో తప్పక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు అయ్యేలా చూ డాలనీ,ఎక్కడైన పార్టీ రంగులు కనిపించకుండా రంగులు (సున్నం) వేయాలనీ సూచించారు.ఇళ్ళ పై పార్టీ జెండాలు ఉండాలన్న తప్పక ఆర్ఓ అనుమతి పొంది ఉండాలనీ,అనుమతి లేకుండా జెండాలు కట్టిన,ఫ్లెక్సీలు కట్టిన వారిపై చర్యలు తీసుకుంటామనీ తెలిపారు.వాల్ రైటింగ్ లు పూర్తి గా కనబడకుండా చేయా లన్నారు.సచివాలయాల్లో ఉండే వాటిని కూడా కనబడకుండా మూటలు కట్టి పెట్టాలన్నారు.ఎన్నికల విధుల్లో జాగ్రత్తగా వ్యవహరించాలనీ సూచించారు.ఈ కార్యక్రమములో ఎఈఆర్ఓ అరుణాదేవి మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

సోమిరెడ్డికి టిక్కెట్ ఖరారు.. దేశం సంబరాలు

మనుబోలు, మార్చి 22, ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గ టీడీపీ అభ్య ర్థిగా ఎట్టకేలకు తెలుగుదేశం పార్టీ ప్యాలెట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి వర్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు ఖరారు చేసి ప్రకటించారు. మూడో విడతలో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం ఉదయం ప్రకటించిన జాబితాలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేరు ఖరారు కాగానే నియోజకవర్గ వ్యాప్తంగా దేశం నాయకులు, కార్యకర్తలు ఎగిరి గం తేశారు. మనుబోలు మండలంలో పలు గ్రామాల్లో బాణసంచా కాల్చి నాయ కులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మండల కేంద్రమైన మనుబోలు, కోదండరామపురంలో ఏకతాటిగా పది నిమిషాలు పాటు టపాసులు కాల్చడం సోమిరెడ్డి గెలిచినంత సంబరం అయింది. సోమిరెడ్డి టిక్కెట్ తెచ్చుకోవడమే ఒక పెద్ద రాజకీయ గెలుపు అని ఆ నాయకులు సంబరాలు చేసుకున్నారు. మొదటి జాబితాలో ప్రకటిం చా ల్సిన సోమిరెడ్డి పేరు మూడో జాబితాలో ప్రకటించడం రాష్ట్రంలోనే కాకుండా నియోజకవర్గంలోనే చర్చని యాంశమైన సంగతి తెలిసిందే. ఒక రకంగా సోమిరెడ్డికి టిక్కెట్ రావడానికి ప్రత్యర్థి రాష్ట్ర వ్యవసాయ మం త్రి వర్యులు, వైకాపా అభ్యర్థి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పరోక్షంగా కారకుడు అయ్యాడని సోషల్ మీడియాలో ఓ వ్యక్తి కామెంట్ చేయడం విశేషం. నిన్నటి వరకు సోమిరెడ్డికి టిక్కెట్ రాదని కాకాణి గోవర్ధన్‌రెడ్డి పలు సభల్లో బహిరంగంగా విమర్శించడం తెలిసిందే. ఇక చంద్రబాబునాయుడు చేసేది లేక ఎట్టకేలకు చంద్రమోహన్‌రెడ్డి పేరు ప్రకటించి నియోజకవర్గంలో రాజకీయ ఒత్తిడిని తగ్గించారు. కాకాణి, సోమిరెడ్డి మధ్య పోటీ ఉంటేనే రసవత్తరంగా పోటీ ఉంటుందని, ఎవరు గెలిచినా ఓడినా సమఉజ్జిలు అని చెబుతున్నారు. ఇప్పటికే కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఆయన అనుచరులు నియోజకవర్గంలో ప్రచారాన్ని తీవ్ర తరం చేశారు. ఇక తెలుగుదేశం పార్టీ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రచార రథం కూడా శుక్రవారం బయటకు వచ్చింది. సోమిరెడ్డి చంద్రమో హన్‌రెడ్డి కుమారుడు సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలో యువతతో భాగా టచ్‌లో ఉన్నారు. ఇక పార్టీలో చేరికల విషయంలో వైకాపా దూకుడు పెంచింది. ఇక రేపటి నుంచి నియోజకవర్గంలో రసవత్తర రాజకీయాలు ప్రారంభమవుతాయి.

వీపిఆర్‌తో భేటీ అయిన ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం రాజ్య సభ సభ్యుడు, నెల్లూరు ఎంపీగా టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని, శుక్ర వారం నగరంలోని మాగుంటలేఅవుట్‌లో వీపిఆర్ నివాసంలో, వెంకటగిరి ఎమ్మెల్యే, మాజీమంత్రి ఆనం రామనారాయణరెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాజకీయాలపై పలు విషయాలు వారిరువురు చర్చించున్నారు. రానున్న ఎన్నికల్లో ఎలా ముందుకి సాగాలన్న దానిపై సమాలోచలు చేశారు.

బ్రాహ్మణక్రాకలో వైకాపా సభ సక్సస్...పుల్ జోష్‌లో నేతలు

జలదంకి,మార్చ్22,ప్రభాతవార్తఃజలదంకి మండలం బ్రాహ్మణక్రకలో శుక్రవారం వైకాపా నిర్వహించిన సభకు ఆపార్టీ నాయకులు,కార్యకర్తలుబారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేశారుజ.దీంతో నేతలు ఆనందానికి అవధులు లేకుండాపోయింది.వైకాపా నెల్లూరు పార్లమెంటుఅభ్యర్థి విజయసాయిరెడ్డి,ఉదయగిరి నియోజకవర్గ అభ్యర్థి మేకపాటి రాజగోపాలరెడ్డి,రాజ్యసభ సభ్యులు బీదా మస్తాన్‌రావు తదితరులుహాజరైన ఈకార్యక్రమం అడుగడుగున పూలవర్షం,జైజగన్ వంటి నానాదాలతో మారుమ్రోగింది.జమ్మలపాళెంనుంచి బారీ బైక్‌ర్యాలీలో యువతరెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు.మర్గమద్యంలోని జలదంకి,అగ్రహారం గ్రామాలలో ప్రజలు బారులుతీరి నిలబడి జేజేలు కొడుతు ప్రచారరథంపైవున్న విజయసాయిరెడ్డి,రాజగోపాలరెడ్డిలను స్వాగతంమంటు పలకరించారు.కాన్వాయి బ్రాహ్మణక్రాక పొలిమేర్లకు అడిగిడడంతో జటాపిటిసి సివలీలమ్మ ఆద్వర్యంలో నాయకులు,కార్యకర్తలు డప్పు వాయిద్యాలు,కోలాటాల నృత్యాలతో,బాణాసంచా పేలుళ్లతో స్వాగతం పలికారు.గ్రామంలోని రేడియారం ప్రాంతంలో కిక్కిరిసిన సజానుద్దేశించి విజయసాయిరెడ్డి మాట్లాడారు.నిన్న మొన్నటిదాకా మన పార్టీలోవుండి అన్నిచక్కబెట్టుకొని నేడు ప్యాకేజీలకు అమ్ముడుపోయి నావెనుకాల వేలజనం వున్నారని ప్రకటించుకుంటున్న దగాకోరు నేతలతో బహుజాగ్రత్తగ వుండాలని పిలుపునిచ్చారు.పార్లమెంటు అభ్యర్థిగా తనను,అసంబ్లి అభ్యర్థిగ మేకపాటి రాజగోపాలరెడ్డిని గెలిపించాలని కోరారు.జలదంకి మండలంనుంచి బారీ మెజారిటి తద్యమని ఈజన స్పందన చూస్తే స్పష్టమవుతుందని ఆయన హర్షద్వానాలమద్య అన్నారు.జలదంకి మండల సమస్యలేంటో తమకు బాగా ఎరుకని వాటిపై ప్రత్యేకదృష్టి పెడతామని తెలియజేశారు.మేకపాటి మాట్లాడుతు జలదంకి మండలం ఆయువుపట్టుపార్టీకి కంచుకోట ఇది జగమెరిగిన సత్యమని అన్నారు.ఈకార్యక్రమంలో మండలపార్టీ అద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,పార్టీ జిల్లా ప్రచారకార్యదర్శి ఇస్కా మదన్‌మోహన్‌రెడ్డి,సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,సొసైటి చైర్మన్ రవిరెడ్డి,ఎస్‌వి శేషారెడ్డి,కోర్నిపాటి రామిరెడ్డిలతోపాటు అన్ని గ్రామాల నేతలు ఎంపిటిసిలు,సర్పంచ్‌లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.కాగా మహిళలు అదిక సంఖ్యలో పాల్గొని జేజేలు కొట్టడం ఇక్కడ గమనార్హం.

పొత్తు గెలవాలి-ప్రభుత్వం మారాలి

నెల్లూరు,మార్చి22 ప్రభాతవార్త-విద్య పొత్తు గెలవాలి- ప్రభుత్వం మారాలి నినాదంతో తెలుగు దేశం ,జనసేన,బిజేపి అభ్యర్థులను ప్రజలు ఆశీర్వదించి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక సుబేదారుపేటలోని జనసేన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్లుగా రాక్షస పాలన సాగుతుందన్నారు. ప్రజలు వైకాపా అకాచక పాలనతో విసిగిపోయ్యా రన్నారు. నెల్లూ్లరు నగరం నుండి పోటీ చేస్తున్న కూటమి అభ్యర్థి పొంగూరు నారాయణ గతంలో మంత్రిగా ఉన్న కాలంలోనే నెల్లూరు నగరాన్ని 70శాతం అభివృద్ధి చేశారన్నారు. సామాన్యక మద్యతరగతి కుటుంబం నుండి వచ్చిన నారాయణ నేడు విద్యావేత్తగా, హాస్పిటల్‌స నిర్వహిస్తూ వేల మందికి ఉపాది కల్పిస్తున్నారన్నారు. ఉపాద్యాయుడిగా, పారిశ్రామిక వేత్తగా , రాజకీయ నాయకునిగా అన్నింటా విజయనాని సొంతం చేసుకున్నారని, పక్కా ప్రణాళికతో నగరాన్ని మరింత సుందరంగా తీర్ధి దిద్దుతారు అనటంలో సందేహం లేదన్నారు. అనునిత్యం ప్రజల్లో తిరుగుతూ వారి అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని తెలిపారు. మరో పక్క వైకాపా పార్టీ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డి నెల్లూరును తన సొంత జిల్లా అని చెప్పెకుంటూ ఓట్లు దండుకునే పరినో పడ్డారన్నారు. ప్రోటోకాల్‌లో వచ్చి వెల్లే వారు స్థానిక ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారని ఏద్దేవా చేశారు. ఆయన ప్రస్తుతం ఎంపీగా ఉన్న విశాఖలో ఎన్నో వేల ఎకరాల భూములు అన్యాక్రంతం అయ్యాయన్న కేసుల్లో ప్రధాన నిందితులుగా ఉన్నారని, అటువంటి వారిని మళ్లీ నమ్మి ఓటు వేయటం మంచిది కాదన్నారు. అనవతసరంగా తమపై తప్పుడు రాతలు రాస్తూ విష ం కక్కే ప్రయత్నం చేస్తున్నారని దీనికి తాము బెదిరేది లేదని స్పష్టంచేశారు. ఇటువంటి తప్పుడు రాతలు రాసినవారిపై న్యాయపరమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. అలాగే కోవూరు నియోజకవర్గంలో గుమ్మడికాయల దొంగ ఎవరు అంటే ప్రస్తుత ఎమ్మెల్యే బుజాలు తడుముకోవటం విడ్డూరంగా ఉందన్నారు. నల్లపురెడ్డి ప్రజల సమస్యలను తీర్ధకుండా ఇష్టానుసారంగా అవినీతికి పాల్పడుతూ అడిగిన వారికపై కసులు నమోదు చేయస్తున్నారన్నారు. వీరిని ప్రజలు చీదరించుకుంటున్నారని రానున్న రోజుల్లో కోవూరు నియోజక వర్గ కూటమి అభ్యర్థి ప్రశాంతి రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలుపోందటం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, శరవణ, షాజహాన్ మౌనీష్ వెంకటేష్, బన్నీ, వర హర్ష, హరి తదితరులు పాల్గొన్నారు.

గండిపాలెం ప్రాజెక్టును పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా

ఉదయగిరి,మార్చి22,ప్రభాతవార్త ఉదయగిరి మండలంలోని గండిపాలెం గ్రామంలో నెల్లూరు జిల్లా ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా పర్యటించారు.ఈ సందర్భంగా గండిపాలెం ప్రాజెక్టును సందర్శించిన ఆమె అక్కడి లస్కర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా లస్కర్లు వారి జీతాల సమస్యలను ఆమె దృష్టికి తీసుకుని రాగా కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించడానికి కృషిచేస్తానని తెలిపారు.సిబ్బందికి పలు సూచనలు చేశారు.గండిపాలెం నుండి బయటులేదరి ట్రైనీ కలెక్టర్ ఉదయగిరిలోని పెద్దచెరువు,ఆనకట్టను పరిశీలించి అక్కడి పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఇరిగేషన్ అధికారులతో సమావేశమైన ఆమె వెలుగొండ ప్రాజెక్టు విధివిధానాలను,ఎప్పటికిపూర్తిఅవుతుంది అనే సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆమెతో పాటు సంబంధిత అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

రామారావుని న్యాయ సలహాదారుడిగా నియమించిన కాకర్ల

ఉదయగిరి,మార్చి22,ప్రభాతవార్త ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ,జనసే,బిజేపి ఉమ్మడి ఎమ్మె ల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సార్వత్రిక ఎన్ని కల్లో నియోజకవర్గంలోని 8మండలాల్లో టిడిపి నాయకు లకు,కార్యకర్తలకు అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించేందుకు పూర్తిస్థాయి బాధ్యతలు,అలాగే ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తరుపున ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అవసరమైనటువంటి న్యాయ సహాయం అందించుటకు నియోజకవర్గ టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు సంధిరెడ్డి రామారావుకు అప్ప గించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాట్లా డుతూ ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో 8మం డలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు అవసరమైనటువంటి న్యాయ సహా యం ఆయన అందిస్తారి, ఆయనను సంప్రదించాలని తెలియజేశారు.ఏ సమయంలో అయినా ఎటువంటి న్యాయ సహాయం అవసరమైన ఆయనను సంప్రదించవచ్చునని,ఈ కింద ఫోన్ నెంబర్లకు 7780 582412,9441768202 అనే నెంబర్లకు ఫోన్‌చేసి విషయం తెలియపరచాలని తెలిపారు.

నారాయణ అంటేనే నమ్మకం

నెల్లూరు మార్చి 22, ప్రభాతవార్త-వైద్యం నారాయన అంటేనే ఒక నమ్మకమని రాజ్యసభ సభ్యుడు, నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు కొనియాడారు. శుక్రవారం నగరంలోని 16వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణతోపాటు ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, నారాయణ సతీమణి రమాదేవిలు పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా ప్రభాకర్‌రెడ్డి గెలిపించాలని స్థానికులను నారాయణ అభ్యర్థించాడు. ఈ సందర్భంగా ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డిలు మాట్లాడుతూ నారాయణ అంటే పరిచయం అవసరం లేని వ్యక్తన్నారు. నారాయణ కాని మేము కాని రాజకీయాల్లోకి సంపాదన కోసం రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకే వచ్చామన్నారు. కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ పొంగూరు నారాయణ, ప్రభాకర్‌రెడ్డిలు నమ్మకానికి మారుపేరన్నారు. వారిద్దరిని మీరు గెలిపించుకుని మీరు హాయిగా గుండెల మీద చేయి వేసుకుని నిద్రపోవచ్చన్నారు. మీ సమస్యలన్నింటినీ తీర్చగల ఘనులు వార్నన్నారు. రానున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేమిరెడ్డిని, నారాయణని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని తప్పక పాటించాలి

కోవూరు, మార్చి 22 ప్రభాతవార్త : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల విధుల్లో పాల్గొనే పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు ఎన్నికల కమిషన్ ఇచ్చిన అంశాల ప్రకారం పూర్తిస్థాయిలో శిక్షణ అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ సేధు మాధవన్ అన్నారు. కోవూరులోని ఈఆర్‌వో కార్యాలయంలో శుక్రవారం పీవోలకు, ఏపీవోలకు శిక్షణ ఇచ్చే కోవూరు నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్లకు పలు విషయాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ రూపొందించిన మార్గదర్శక సూత్రాలపై పీవోలకు, ఏపీవోలకు అవగాహన కల్పించేలా చూడాలన్నారు. ముఖ్యంగా పీవోలు, ఏపీవోలు కూడా ఈ శిక్షణను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమీక్షలో ఈఆర్‌వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం. శ్రీనివాసులు, ఏఈఆర్‌వో , కోవూరు తహసీల్దార్ విజయశ్రీ, తదితరులు ఉన్నారు.

జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో గెలుస్తాం

ముత్తుకూరు,మార్చి22,ప్రభాతవార్త రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 175నియోజకవర్గాల్లో గెలిచితీరతామని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మండలపార్టీ కార్యాయలంలో విలేకర్ల సమావేశంఏర్పాటు చేశారు.ముఖ్యమంత్రిజగన్మోహన్‌రెడ్డి ఆంధ్రరాష్ట్రాన్ని ఒక ఆదర్శ రాష్ట్రంలో తీర్చిదిద్దారని ఆయన అన్నారు.5సంవత్స రాల అభివృద్ధిని చేసి చూపారన్నారు.బిజెపి,జనసేన,టిడిపి కూటమిగా ఏర్పడి ప్రభుత్వంమీద బురదచల్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.ఈ మూడు కూటమిలు ఎక్కువ రోజులు కలిసి ఉండవన్నారు.175వ నియోజకవర్గాల్లోని ఏ నియోజకవర్గం అభివృద్ధి జరిగిన దానికంటే భిన్నంగా సర్వేపల్లి నియోజకవర్గాన్ని మోడల్‌నియోజకవర్గంగా చేసి చూపామన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్లను,ఎస్పీలను,ఇతర ఉద్యోగస్తులకు బ్లాక్‌మెయిల్ చేయడం,పరిశ్రమలకు డబ్బులు తీసుకోవడం అన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.నాపై బురద చల్లేందుకు ఎన్ని కుయుక్తులు పొందినా సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలు నన్ను ఆశీర్వదిస్తారని,సర్వేపల్లి నియోజకవర్గప్రజలు వారి ఇళ్లలో బిడ్డగా ఆదరిస్తున్నారన్నారు.సోమిరెడ్డికిఓటమి ఖాయమన్నారు.మండలంలో అపరిశుభ్రంగా ఉన్నా మత్స్యకారేతర ప్యాకేజీని పంపిణీ చేశానని.మత్స్యకారులకు మనీ జెట్టీ నిర్మాణాన్ని కూడా త్వరతిగతిన పూర్తిచేస్తున్నామని 70శాతం పనులు పూర్తిఅయ్యాయన్నారు.ఏపి జన్కోలో భూములు కోల్పోయిన కుటుంబాలకు ఉద్యోగాలు కూడా ఇప్పించారన్నారు.రైతులు కూడా మోసం చేసినవ్యక్తి సోమిరెడ్డి అన్నారు.మిల్లర్ల కాడ ముడుపులు తీసుకుని పట్టించుకోలేదన్నారు.ఈ ప్రభుత్వంలో రైతులకుమద్దతుధర కూడా కల్పించామన్నారు.కరోనా కష్టకాలంలో కూడాసర్వేపల్లి ప్రజలు ఇబ్బందిపడకూడదని ఇంటింటికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశామన్నారు.సర్వేపల్లి నియోజకవర్గానికి పోటీచేయడానికి టిడిపి తరుపున ఎవ్వరూ దొరక్క పోవడంతో సోమిరెడ్డిని ఎంపిక చేశారన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్‌మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,సీనియర్ వైకాపా నాయకులు నెల్లూరు శివప్రసాద్,ఈదూరు రామ్మోహన్‌రెడ్డి,మునుకూరు రవికుమార్‌రెడ్డి,ఎంపీపీ గండవరం సుగుణ,జడ్పిటిసి బందెల వెంకట సుబ్బయ్య,పంటపాలెం సర్పంచ్‌లు ఆలపాక సీనయ్య,పైనాపురం సర్పంచ్ విజయ్‌కుమార్,మాదినేని ప్రభాకర్‌నాయుడు,మండల యూత్ అధ్యక్షులు దువ్వూరు తేజారెడ్డి,నేలటూరు యువనాయకులు జానకిరామిరెడ్డి,తిన్నెలపూడి బ్రహ్మానందం,అగ్ని నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమం మాతోనే సాధ్యం-ఆదాల

నెల్లూరు రూరల్,మార్చి 22.ప్రభాతవార్త, అభివృద్ధి సంకక్షేమం మనతోనే సాధ్యమంటూ గడగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించిన వైసిపి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి.రూరల్ మండలంలోని కొమ్మలపూడి.ములుమూడి గ్రామాల్లో గడపగడపకు ఈ పెళ్లి వైసిపి ప్రభుత్వం ఈ ఐదేళ్లలో ప్రజలకు సంక్షే మం అభివృద్ధి ఎలాంటి డొక్కా లేకుండా కరోనా కష్టకాలాన్ని అధిగమించి అందించిన ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యేగా తనను ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయసాయిరెడ్డిని అత్యంత మెజార్టీతో గెలిపించాలని ఆదాల గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ప్రతిపక్ష నాయకుల్లా రౌడీయిజం సహించనని ఆయన అన్నారు.